ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీగా జేపీఎన్‌సీఈ మారాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 16 : ఉమ్మడి పాలమూరులో ప్రతిష్టాత్మకమైన విద్యాలయంగా పేరుగాంచిన జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీగా మారాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ సమీపంలోని జేపీఎన్‌సీఈలో నిర్వహించిన జైపాల్‌రెడ్డి జయంతికి వేడుకలకు హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జైపాల్‌రెడ్డి స్ఫూర్తి, స్మారక అవార్డులను దుప్పల్లి శ్రీరాములు, వరకవుల నరహరి రాజుకు అందజేసి ఒక్కొక్కరికి రూ.25వేలు చెక్కు, జ్ఞాపికలు బహుకరించారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పేరుగాంచిన మహబూబ్‌నగర్ మట్టి బిడ్డ జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. జేపీఎన్‌సీఈ చైర్మన్ కేఎస్ రవికుమార్ కళాశాలను ఇన్నేళ్లుగా నడపడం సమాజానికి గొప్ప సేవ చేసినట్లు భావిస్తున్నానన్నారు. రాబోయో రోజుల్లో ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీగా పేరుగాంచాలన్నారు. కేఎస్ రవికుమార్ మాట్లాడుతూ 27 ఏళ్ల సుదీర్ఘప్రస్థానంలో అటానమస్ సాధించామని తెలిపారు. కేంద్రంలో దరఖాస్తు చేస్తే డీమ్డ్ యూనివర్సిటీ స్థాయి, రాష్ట్ర ప్రభుత్వం అయితే స్టేట్ యూనివర్సిటీగా కన్వర్ట్ కావడానికి అవకాశం ఉందన్నారు. కళాశాలలో 35వేల ఎస్ఎఫ్‌టీలో ఐటీ బ్లాక్ నిర్మిస్తున్నామని, జైపాల్‌రెడ్డి భవన్‌గా నిర్ణయించామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యుడు యాదవరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, న్యాయవాది మనోహర్‌రెడ్డి, కేపీఎన్‌ఆర్, బలగం ఫేం మైం మధు, కళాశాల కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ సకాలంలో పూర్తిచేయాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

ఎర్రవల్లి చౌరస్తా ,జనవరి 16 : ఉపాధిహామీ పనులు సకాలంలో పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను సూచించారు. ఎర్రవల్లి మండలం లోని షేక్‌పల్లి, కోదండాపూర్,ఎర్రవల్లి గ్రామపంచాయతీల్లో గురువారం పర్యటించి ఉపాధీ హామీ పనులు పరిశీలించారు. డిసెంబర్ నుంచి మార్చి వరకు ఐదునెలల యాక్షన్ ప్లాన్ కింద చేపట్టిన పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో గల జాబ్‌కార్డు హోల్డర్లు, ఐదు ఎకరాల కంటే భూమి తక్కువగా ఉండి పశువులు ఉన్న రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధిచేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఏపీవో శివజ్యోతి, పీఏలు లావణ్య, హసన్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

రహదారి భద్రత బాధ్యత

- అతివేగంతోనే అత్యధిక ప్రమాదాలు
- ప్రమాదకర ప్రాంతాలపై దృష్టిసారించని అధికారులు
- ప్రతిరోజూ రక్తమోడుతున్న రహదారులు
- ‘యువశక్తితో మార్పు’తో భద్రతా వారోత్సవాలు
- రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కథనం

మహబూబ్‌నగర్, జనవరి 16: జాతీయ, రాష్ట్ర రహదారిపై నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలలో గాయాలపాలై ప్రాణాలను కోల్పుతున్నా సంఖ్య పేరుగుతుంది. మితిమీమిరిన వేగానికి తోడు సూచికలు పాటించకపోవడం, మద్యం తాగి వాహనాలు నడపడం.. కారణం ఏదైనా ప్రమాదాల బారిన పడి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. కనీసం ప్రమాదం నుంచి బయటపడేందుకు కార్లలో సీటుబెల్టు పెట్టుకోకపోవడం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదు. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో ప్రమాదాల సంఖ్య పెరగడంతోపాటు మృతుల సంఖ్య పెరుగుతుంది. పోలీస్‌స్టేషన్ దాకా కొన్ని వచ్చినప్పటికి మరికొన్ని కేసులు కాకుండానే వెళ్తున్న పరిస్థితి ఉంది. ప్రమాదాల్లో ఎక్కువశాతం యువత ఉంటున్నట్లు పోలీసు అధికారుల పరిశీలనలో తేలింది. దేశం మొత్తంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో రెండు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోనే పదిశాతం జరగడం ఆందోళన కలిగిస్తున్న విషయం. ఉమ్మడి జిల్లాలో సైతం ఇదే తరహా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు మీదికి వెళ్తే క్షేమంగా తిరిగి వస్తామా? లేదా ? అనే భయం వెంటాడుతోంది. అంతగా రహదారి అభద్రత పెరిగిపోయింది. మనం జాగ్రత్తగా ఉన్నా అవతలి వాళ్లు వచ్చి ఢీకోడితే...! జిల్లాలో ఏటా 500మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారు. 2వేలకు మందికి పైగా గాయపడుతున్నారు. ఇవన్నీ మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నవే..

ఇవీ కారణాలు

జిల్లాలోని జాతీయ రహదారిపై కార్లు 100, ద్విచక్రవాహనాలు, బస్సులు, లారీలు 80 కి.మీ వేగంతో రోడ్డుపై వెళ్లాల్సి ఉండగా మీతిమిరిన వేగంతో ప్రయాణం చేస్తున్నారు. అతివేగంతోనే వాహనాలు నడిపి ప్రమాదాల బారినపడుతున్నారు. రాష్ట్ర రహదారుల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. గుంతలు, ఇరుకైన రోడ్లు, ఉన్నా ఇవేమీ వాహనదారులు పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడుపుతున్నారు. ఫలితంగా తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు.

నింబధనలు పాటించకపోవడం

వాహనాలు నడిపే సమయంలో వాహనచోదకులు నిబంధనలను అసలు పట్టించుకోవడం లేదు. కార్లు నడిపే సమయంలో సీటు బెల్టు పెట్టుకకోపోవడం లేదు. ఈ కారణంగా ప్రమాదం జరిగిన సమయంలో బెలున్లూ తెరుచుకోకపోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువై ప్రాణాలకే ప్రమాదం తెస్తోంది. ద్విచక్రవాహనదారులు సైతం హెల్మెట్ ధరించడం లేదు. ప్రమాదం జరిగిన వెంటనే తలకు గాయమై మృతిచెందుతున్న వారు అధికంగా ఉన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో వారి అదుపులో వాహనం ఉండడం లేదు. ఇక రహదారులపై ఉన్న సూచికలు పాటించడం లోనూ నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణమవుతుంది.

అధికారులు దృష్టి పెట్టండి

ఉమ్మడి జిల్లాలో అలంపూర్, అడ్డాకుల సమీపంలో జాతీయ రహదారిపై లారీల పార్కింగ్ కోసం అధికారులు ప్రత్యేకంగా స్థలం కేటాయించారు. అయితే అక్కడ కనీస వసుతులు లేకపోవడం, తినడానికి దాబాలు, మాత్రశాలలు లేకపోవడంతో లారీలు అక్కడ నిలుపడం లేదు. రహదారుల పక్కన నిలుపుతున్నారు. రాత్రిళ్లు వీటిని గమనించక వాహనదారులు వెనకాల నుంచి ఢీకొట్టి మృత్యువాత పడుతున్నారు.

హైవే పొడవునా డేంజర్ జోన్స్

హైవే పొడవునా జిల్లాలో 213 కిలో మీటర్ మేరా ఉండడంతో జిల్లాలో అత్యంత ప్రమాదకరమైన ప్రాంతాలను ఆర్టీఏ, పోలీసు అధికారులు గుర్తించారు. వాటిలో తిమ్మాపూర్ ఎక్స్‌రోడ్, ఆశియాన దాబా, తిమ్మాపూర్ క్రాస్‌రోడ్, షాద్‌నగర్ ఎక్స్‌రోడ్, రాయికల్, బాలానగర్, బాలానగర్ బ్రిడ్జి వద్ద, రాజాపూర్, ముద్దిరెడ్డిపల్లి, గొల్లపల్లి, కావేరమ్మపేట్ ఆర్‌అండ్‌బీ, జడ్చర్ల, భూత్పూర్, భూరెడ్డిపల్లి, మల్లెబోయిన్ పల్లి, దివిటిపల్లి, జానంపేట్, వేముల, కందూర్, వెల్టూర్, మోజార్ల, కనిమెట్ట, పాలెం, రాణిపేట్ ఎక్స్‌రోడ్, బీచుపల్లి, ఎర్రవల్లి, నారాయణపురం, బోరవెల్లి స్టేజీ వద్ద నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటున్నది.

తనిఖీలు పెంచాలి

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో తనిఖీలు పెరగాల్సిన అవసరం ఉంది. జాతీయ రహదారిపై బాగానే ఉన్నా రాష్ట్ర రహదారులపై తనిఖీలు తక్కువగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉండడం, ఆర్థికంగా ఇబ్బందులు పడే ఆవకాశం ఉందని పోలీసు, ఆర్టీఏ అధికారులు భావిస్తూ కొంతమసిచూడనట్లు ఉంటున్నారు. కాని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నా నేపథ్యంలో సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరి చేయాలి. దీంతోపాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేయాలి. స్పీడ్ గన్‌లతో వేగ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

ప్రమాదాలకు నిలయంగా ఎన్‌హెచ్ 44

జాతీయ రహదారి-44 ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారింది. అతివేగమే ప్రాణాలు గాల్లో కలిసిపోవడానికి కారణమవుతున్నది. నాణ్యతలేని వాహన పరికరాలు వాడుతుండడం, నిరవంతర నిఘా లేక పోవడం, నాణ్యత లేని డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడంతో వాహనాన్ని ఢీకొట్టడమో, లేక సదరూ వ్యకి నడుపుతున్న వాహనం పల్టీకొట్టడమో జరుగుతుంది. ఫలితంగా ప్రాణాలు కోల్పోయే కుబుంబ సభ్యులకు తీరని ఆవేదన మిగిల్చుతున్నారు. బైపాస్ రోడ్డుపై ప్రతి సంవత్సరం 300 మంది ప్రాణాలు కోల్పుతున్నారు.

ఇలా వెళ్తేనే సురక్షితం

- డ్రైవింగ్ సమయంలో నిద్రవస్తే వాహనాన్ని పక్కన నిలిపి కాసేపు సేదతీరాలి.
- వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడకూడదు.
- మద్యం సేవించి వాహనం నడుపురాదు(తాగి నడిపితే ఆరు నెలలు జైలు శిక్ష)
- వాహనం రోడ్డుకు ఎడమవైపు నడపాలి

జిల్లా వ్యాప్తంగా భద్రతా వారోత్సవాలు

జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నాం. యువకులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తాం. ఆర్టీసీ, ఆటో డ్రైవర్లకు సదస్సులను ఏర్పాటు చేశాం. ప్రమాదాలను ఆరికట్టడం, వాహనాలు నడపడం, ఆతివేగంతో దుష్పరిణామాలు, ఆ తరువాత ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉం టుందనే అంశాలపై అవగాహన కల్పిస్తాం.

- ఎం. కిషన్, ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్

ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నాం. తాగి వాహనాలు నడిపేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందకు ప్రయత్నిస్తాం. ప్రధానంగా తెల్లవారు జామున, రాత్రిళ్లు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు గుంతలమయంగా ఉండడం కూడా ఒక కారణమే. రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదు.

- డి.జానకి, ఎస్పీ, మహబూబ్‌నగర్

- ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసేటప్పుడు సైడ్ అద్దాల్లో రెండు పక్కలా వాహనాలను గమనించాలి.
- ముందు వెళ్లే వాహనానికి 50అడుగుల దూరంలో వెళ్లాలి.
- అనుమతి లేని వాహనాల్లో ప్రయాణికులను ఎక్కరాదు.
- ఆటోలు, బస్సులు, జీపుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు.
- రాత్రి వేళ్లలో ప్రయాణం పెట్టుకోకపోవడమే మంచిది.

అర్చకుల ఆకలి కేకలు

- మూడునెలలుగా అందని వేతనాలు
- ‘ధూప దీప’ పూజారుల వెతలు
- పండుగ పూట పస్తులేనా అంటూ ఆవేదన

పెబ్బేరు, జనవరి 16 : చాలీచాలని వేతనాలు..అదీ నెలనెలా అందని దైన్య స్థితి.. దేవుడికి దీపం పెట్టాలన్నా, నైవే ద్యం సమర్పించాలన్నా.. జేబులు తడుముకోవాల్సిన పరిస్థితి. ఆఖరికి తమ కడుపులు నింపుకోవాలన్నా ఎవరినో చేయి చాచాల్సిన దుస్థితి. ఇదీ ధూప దీప నైవేద్యం పథకం కింద ఆలయాల్లో పనిచేస్తున్న పూజారుల దీనస్థితి. మూడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి వేతనాలు ఇవ్వకపోవడంతో వారు దిక్కుతోచక కొట్టుమిట్టాడుతున్నారు. ధూప దీప నైవేద్య పథకం కింద వనపర్తి జిల్లాలో 74 ఆలయాల్లో పూజారులు విధులు నిర్వర్తిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం కింద అర్చకులకు నెలకు రూ.2500 ఇచ్చేది. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ వీరి వేతనాలను రూ.6వేలకు పెంచారు. మళ్లీ 2023లో కేసీఆర్ వీరి వేతనాలు రూ.10వేలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల సమయంలో అర్చకుల వేతనాలు రూ.12 వేలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు అమలు కాలేదు. రూ.10వేలనే కొనసాగిస్తూ అది కూడా నెలనెలా సరిగ్గా ఇవ్వడం లేదు. దీంతో సంక్రాంతి పండుగకు కూడా తమతో పాటు దేవుళ్లను కూడా పస్తులు ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని అర్చకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీరుగారుతున్న పథకం ఉద్దేశం

ఆదాయం లేక దీపానికి కూడా నోచుకోని ఆలయాలకు లబ్ధి చేకూర్చేందుకే ఈ ధూప దీప నైవేద్య పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ఇటు ఆలయాలు, అటు పూజారులకు ఎంతో ఉపశమనం కల్గిస్తోంది. కేవలం భక్తుల కానుకల పైనే ఆధారపడి, చాలీచాలని ఆదాయాలతో కొట్టుమిట్టాడుతున్న అర్చకుల కుటుంబాలకు ఎంతో ఆసరా ఇస్తోంది. ప్రతి నెలా దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా అర్చకుల బ్యాంక్ అ కౌంట్లలోకి రూ. 10 వేలు పడుతున్నాయి. ఇందులో ఆలయాల నిర్వహణకు రూ.4వేలు, అర్చకుల వేతనం కింద రూ.6 వేలను కేటాయించారు. కానీ 2024 ఏడాదికి సం బంధించి అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన వేతనాలు ఇం కా బ్యాంక్ అకౌంట్లలో జమ కా లేదు. దీంతో మూడునెలలుగా ఆలయాల నిర్వహణ భారం అ ర్చకులపై పడింది. ఇటు దేవుళ్లకు సమర్పించే ధూపం, నైవేద్యానికి అటు తమ జీవనానికి ఆర్థిక ఇ బ్బందులు ఏర్పడ్డా యి. కేవలం ఈ పథకాన్నే నమ్ముకొని చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. దీంతో అర్చకులు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఆలయాల నిర్వహణ భారమవుతోంది

మూడునెలలుగా ప్రభుత్వం మా వేతనాలను నిలిపివేసింది. దీంతో ఆలయాల్లో దీపం పెట్టాలన్నా ఇబ్బందులు పడుతున్నాం. ప్రతి రోజూ దేవుళ్లకు పూజలు నిర్వహించాల్సిందే. వేతనాలు రాకపోవడంతో అప్పులు చేసి నైవేద్యాలు స మర్పిస్తున్నాం. మా కుటుంబాల పో షణ కూడా భారమైంది. ప్రభుత్వం తక్షణం స్పందించాల్సిన అవసరముంది.

- విజయరావు, అర్చకుడు, కంబాళాపురం, శ్రీరంగాపురం మండలం

వేతనాలు రూ.20వేలకు పెంచాలి

అర్చకులకు వేతనాలను ప్రతి నెలా సక్రమంగా ఇస్తేనే ఆలయాల నిర్వహణ సాధ్యమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ. 12వేలు కాకుండా.. రూ.20 వేలు ఇవ్వాలి.

- పీవీ లక్ష్మీకాంతాచార్యులు, జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు

కంభాళాపురం ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు(ఫైల్)

కాంగ్రెస్ సర్కారుపై నేతన్నల పోరుబాట

- 20న కలెక్టరేట్ల ముట్టడి
- 25న భారీ బహిరంగ సమావేశం
- సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగింపు
- నేత కార్మికుల సంఘం స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చేనేత సమస్యలు పరిష్కారం కోసం నేత కార్మికులు కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని నేత కార్మిక సంఘాల నాయకులు కూరపాటి రమేశ్, వీ శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 20న జిల్లా కలెక్టరేట్ల ముట్టడించి, ధర్నా తదితర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశలవారీగా జరగనున్న పోరాటంలో భాగంగా వచ్చే నెల 25న భారీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

చేనేత కార్మికుల డిమాండ్లు

- చేనేత వస్త్ర పరిశ్రమ కార్మికుల కోసం ఉపాధి, సంక్షేమ, అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి.
- అభివృద్ధి బోర్డులకు రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.
- ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల పెట్టుబడి సాయం అందించాలి.
- కాంగ్రెస్ సర్కారు నిలిపివేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలి.
- ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి.
- చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలి.
- చేనేత సహకార సంఘాలు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి.
- నూలు రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలి.
- ఇల్లులేని చేనేత కార్మికులకు హౌస్‌తో పాటు వర్క్‌షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలి.
- టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలి.
- అందుకోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

నిజామాబాద్ బల్దియా ఎదుట ధర్నా చేస్తున్న మెప్మా ఆర్పీలు

వేతనాలు చెల్లించాలని మెప్మా ఆర్పీల ధర్నా

కంఠేశ్వర్, జనవరి 16: వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట మెప్మా ఆర్పీలు ధర్నాకు దిగారు. ఆర్నెల్ల వేతనాలు విడుదల కాగా, ఐదు నెలలవి చెల్లించి, ఇంకో నెల వేతనం నిలిపి వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఇప్పటిదాకా అన్ని సర్వేల్లో పాల్గొన్నామని, అనారోగ్య కారణాలతో కొంత మంది గైర్హాజరైతే వేతనాలు ఆపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దీనిపై మెప్మా పీడీ రాజేందర్‌ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారిని సంజాయిషీ ఇవ్వాలని కోరామని చెప్పారు.

రేషన్‌కార్డు సర్వే అడ్డగింత

- జాబితాలో తమ పేర్లు లేవని గ్రామస్తుల నిరసన
- వెరిఫికేషన్ ప్రక్రియను బహిష్కరించిన తండావాసులు

కుంటాల, జనవరి 16 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం దౌనెల్లిలో గురువారం రేషన్ కార్డు సర్వే చేస్తున్న ప్రభుత్వ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్నారు. దౌనెల్లి గ్రామ పంచాయతీలో దౌనెల్లి తండా, మహాదేవ తండా అనుబంధ గ్రామాలుగా ఉన్నాయి. ఈ తండాల్లో 1200కు పైగా జనాభా ఉండగా.. 100 మంది రేషన్‌కార్డుల కోసం అర్జీలు సమర్పించారు. దౌనెల్లికి 20, దౌనెల్లి తండాకు 22, గమ్మపూర్ తండాకు 5, మహదేవ్ తండాకు నాలుగు కార్డులు మంజూరయ్యాయి. గురువారం రెవెన్యూ అధికారులు షార్ట్ లిస్టు అయిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయడానికి వెళ్లారు. 51 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే వెరిఫికేషన్ లిస్ట్‌లో ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీసి, వెరిఫికేషన్ ప్రక్రియను అడ్డుకున్నారు. అర్హులందరికీ కార్డులివ్వకుండా కొందరికే ఎలా ఇస్తారని మండిపడ్డారు. తహసీల్దార్ ఎజాజ్‌ఖాన్ వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా వారు అర్జీని సమర్పించారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎజాజ్ ఖాన్

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం

1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068.

ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

ఫారం నెం.63

(రూల్ 148(1) మూడండి)

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)

కంపెనీల చట్టం, 1956 విషయంలో

మరియు

పయనీర్ అల్లాయ్ కాస్టింగ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో

C.P. నం. 171/2011

తమ క్లెయింను నిరూపించుటకు క్రెడిటార్లకు (కార్మికులతో సహా)

నోటీస్ ప్రకటన

పైన తెలిపిన కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క క్రెడిటార్లకు (కార్మికులతో సహా) తెలియజేయునదేమనగా కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 530 క్రింద ప్రాధాన్యం ఇచ్చుటకు వారి సంబంధిత పేర్లు, చిరునామాలు మరియు డెట్ లేదా క్లెయిం మరియు ఏదేని ట్టైటిల్ వివరాలతో నిర్ణిత ఫారంలో సదరు డెట్ లేదా క్లెయింను నిరూపించు అఫిడవిట్‌తో, **17 ఫిబ్రవరి 2025న లేదా ఆలోగా అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, 1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068** వద్ద బట్వాడా లేదా సదరు తేదీలోగా అతనికి చేరువిధంగా అఫీషియల్ లిక్విడేటర్‌కు పోస్ట్ ద్వారా పంపించి పైన తెలిపిన కంపెనీపై వారి సంబంధిత డెట్స్ లేదా క్లెయింలను రుజువులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క అఫీషియల్ లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. ఎవరేని క్రెడిటార్ పైన తెలిపిన విధంగా పరిమిత కాల వ్యవధిలోగా అతని/ఆమె/వారి అఫిడవిట్ రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే అతని/ఆమె/వారి డెట్ రుజువు ముందు లేదా సందర్భాన్ని బట్టి సదరు పంపిణీ నుండి డివిడెండ్ పంపిణీ ప్రయోజనం నుండి మినహాయించబడును.

అఫీషియల్ లిక్విడేటర్ నుండి ప్రాతపూర్వకంగా నోటీస్ ద్వారా అతని/ఆమె/వారి రుజువును పంపిన ఎవరేని క్రెడిటార్ (కార్మికులతో సహా) స్వయంగా లేదా అతని/ఆమె/వారి అడ్వకేట్ ద్వారా సదరు నోటీస్‌లో తెలిపిన సదరు సమయం మరియు ప్రదేశం వద్ద సదరు డెట్ లేదా క్లెయిం విచారణకు హాజరు కావలెను మరియు అతని/ఆమె/వారి డెట్ లేదా క్లెయింకు అవసరమైన తదుపరి సాక్ష్యాలను దాఖలు చేయవలెను.

తేది: 13 జనవరి 2025

సం/-

(U.K.సాహూ, ICLS)

అఫీషియల్ లిక్విడేటర్,

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం,

హైదరాబాద్

గమనిక: నోటరీ చేయబడిన రూ.20/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై కంపెనీల (కోర్ట్) రూల్స్, 1959 లోని రూల్ 151, 152 మరియు ఇతర వర్తించు రూల్స్ క్రింద మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా సందర్భాన్ని బట్టి ఫారం నెం.66 లేదా ఫారం నెం.67లో క్లెయింను దాఖలు చేయవలెను.

మూడు యూనివర్సిటీల పీహెచ్‌డీ కోర్సులపై యూజీసీ నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రమాణాలకు అనుగుణంగా లేని పీహెచ్‌డీ డిగ్రీల కోర్సులను నిర్వహిస్తున్న రాజస్థాన్‌లోని మూడు విశ్వవిద్యాలయాలపై యూజీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయా యూనివర్సిటీల పీహెచ్‌డీ డిగ్రీల ప్రోగ్రాములపై అయిదేండ్లపాటు నిషేధం విధించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపింది. చురులోని ఓపీజేఎస్, అల్వార్‌లోని సన్‌రైజ్, ఝున్‌ఝునూలోని సింఘానియా యూనివర్సిటీలు ఆఫర్ చేసే పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో చేరొద్దని.. అవి చెల్లవని హెచ్చరించింది.

90 కోట్లు దాటనున్న ఇంటర్నెట్ యూజర్లు

న్యూఢిల్లీ: ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 2025లో 90 కోట్లు దాటే అవకాశం ఉందని 'ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్, 2024' అంచనా వేసింది. 2024లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 88.6 కోట్లకు పెరిగింది. డిజిటల్ కంటెంట్ కోసం ఇండిక్ భాషల వినియోగం వృద్ధి చెందడంతో ఇంటర్నెట్ యూజర్లు 90 కోట్లు దాటిపోయే అవకాశం ఉందని అంచనావేసింది. ఇంటర్నెట్ యూజర్లలో 55 శాతం గ్రామీణ ప్రాంతాలవారే. వీరి సంఖ్య 48.8 కోట్లు.

కుంభమేళాపై స్టీవ్ జాబ్స్ లేఖకు రికార్డు ధర

న్యూఢిల్లీ: 'యాపిల్' సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ పందొమ్మిదేళ్ల వయసులో కుంభమేళాపై రాసిన లేఖ వేలంలో రూ.4.32 కోట్లు పలికింది. భారతలో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే కుంభ మేళాకు తాను వెళ్లాలనుకుంటున్నానని దీనిలో రాశారు. 'శాంతి స్టీవ్ జాబ్స్' అని సంతకం చేశారు. స్టీవ్ అప్పట్లో ఉత్తరాఖండ్‌లోని నీమ్ కరోలీబాబా ఆశ్రమంలో ఏడు నెలలు గడిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత, 'నేను గుండు చేయించుకున్నాను. భారతీయ కాటన్ వస్త్రాలను ధరించాను. చర్మం చాకొలెట్ బ్రౌన్-రెడ్ రంగులోకి మారింది' అని రాశారు. జాబ్స్ మరణించినప్పటికీ, ఆయ